



# కరపత్రం

SINCE 2014

ఆదివారం అక్టోబరు 05 2025 సంపుటి :2 సంచిక :2 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


# గత రెండేళ్లలో బిహార్‌లో 50 లక్షల మందికి ఉపాధి



## ప్రధాని నరేంద్ర మోదీ

గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువత కు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో

చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు.

పేజి 2లో ▶

## అన్‌క్లెయిమ్డ్ సొమ్ములు రూ.1.84 లక్షల కోట్లు: నిర్మలా సీతారామన్

అహ్మదాబాద్: బ్యాంకులు, నియంత్రణ సంస్థల వద్ద ఎవరూ క్లెయిమ్ చేయకుండా ఉన్న నగదు విలువ రూ.1.84 లక్షల కోట్లని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

పేజి 2లో ▶



## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టులో పిటిషన్



ఢిల్లీ: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

పేజి 2లో ▶

## అమెరికాలో దుండగుడి కాల్పులు.. హైదరాబాద్ విద్యార్థి మృతి



హైదరాబాద్: అమెరికాలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. ఇవాళ తెల్లవారుజామున డాలస్‌లో దుండగుడు జరిపిన కాల్పుల్లో చంద్రశేఖర్ మృతి చెందాడు. బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కు పోతోందన్నారు.

పేజి 2లో ▶

## మావోయిస్టులు లొంగిపోవాల్సిందే: అమిత్ షా

ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు.



పేజి 2లో ▶

## నాగార్జునసాగర్‌కు వరద ప్రవాహం.. 26 గేట్లు ఎత్తి నీటి విడుదల

నాగార్జున సాగర్: నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అధికారులు 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయానికి 2.70 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా.. ఔట్ ఫ్లో కూడా అంతే మొత్తంలో విడుదల చేస్తున్నారు. సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,193 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 33,291 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. స్పిల్ వే ద్వారా 2.16 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుతం 587.30 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 305.68 టీఎంసీలుగా నమోదైంది.



పేజి 2లో ▶

# ఎన్నికల కోడ్‌కు..

## కాలనీ అభివృద్ధికి సంబంధం లేదు.. జూబ్లీహిల్స్‌లో పనులు కొనసాగుతాయి: మంత్రి వివేక్

ఎన్నికల కోడ్‌కు.. కాలనీ అభివృద్ధికి సంబంధం లేదు.. జూబ్లీహిల్స్‌లో పనులు కొనసాగుతాయి: మంత్రి వివేక్

హైదారాబాద్ జూబ్లీహిల్స్ లో ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగుతాయని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఎన్నికల కోడ్‌కు.. కాలనీ అభివృద్ధికి సంబంధం లేదని.. శంకుస్థాపన చేసిన పనులన్నీ నిర్వరామంగా కొనసాగుతాయని అన్నారు. శనివారం (అక్టోబర్ 04) జూబ్లీహిల్స్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. ఫిలింనగర్ ను సందర్శించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఫిల్మ్ నగర్ లో పర్యటించిన మంత్రి వివేక్.. ఎం.జి నగర్ కాలనీలో పీజేఆర్ విగ్రహానికి శాలువా కప్పి నివాళులర్పించారు. జీహెచ్ఎంసీ నిధులతో నిర్మించనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎం.జి నగర్ లో కో టి 48 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేసారు.

ఇటీవల వరదల సమయంలో కాలనీలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని చెప్పిన మంత్రి.. కాలనీలో సమస్యల పరిష్కారం కోసం మరిన్ని అభివృద్ధి పనులకు మంజూరు చేయించి తీసుకొస్తానని చెప్పారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు.

గత ప్రభుత్వం పెద్దలు ఖజానా కాళీ చేసి పాలనా వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. ప్రస్తుత ప్రజా




ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు అందించి సహాయం అందించే దిశగా అధికారులు పనిచేస్తారని చెప్పారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో కాకా వెంకటస్వామి అందించిన సేవలను గుర్తు చేశారు మంత్రి వివేక్. 70 వేల మంది నిరుపేదలకు ఇండ్లు అందించడంలో ముందుండి సహాయం చేశారని చెప్పారు. కాకా స్ఫూర్తి తోనే రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలు




## ఆర్టీసీ ప్రయాణికులకు షాక్..

హైదరాబాద్: సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్ ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీల పెంచుతున్నట్లు చెప్పింది. మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీల వసూలు చేయనున్నట్లు సమాచారం. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీలు వసూలు చేయనుంది. అయితే.. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి.

తాజాగా ఛార్జీల పెంపుపై టీజీఎస్ఆర్టీసీ స్పందించింది. ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్నామని తేల్చి చెప్పింది. సిటీ బస్సుల్లో మెరుగైన వసతులు కల్పించాలంటే ఛార్జీలు పెంచక తప్పట్లేదు అని వివరించింది. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. సిటీ బస్సుల్లో పెరిగిన ఛార్జీలపై నగరవాసులు సహకరించాలని టీజీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది.




టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. సిటీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు

## పార్టీ ఫిరాయింపు కేసు.. ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్..




బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది.

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ (శనివారం) చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరపున అడ్వకేట్లు.. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ఎమ్మెల్యేలు తమ వాదనలు వినిపించారు.

పేజి 2లో ▶

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబరు 05 2025

# యుద్ధాల చీకటిలో మానవత

'ఇక యుద్ధం వద్దు, ఇంకెప్పుడూ యుద్ధం వద్దు' అని 1965లోనే పోప్ ఆరవ పాల్ ఘోషించారు. శాంతిని కోరుకునేవారు ఆయనను అభిమానించకుండా ఎలా ఉంటారు? యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించవు. శత్రుత్వాన్ని, విద్వేషాన్ని మాత్రమే పెంపొందిస్తాయి. 1945లో 51 దేశాలు సమున్నత ఆశయాలతో ఐక్యరాజ్యసమితిని సృష్టించాయి. అన్ని దేశాలూ శాంతి సామరస్యాలతో శాంతియుత సహజీవనం చేస్తూ సంపద్వంతం చేస్తూ తమ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తాయని ఆశించాయి. చరిత్ర చెప్పిందేమిటి? ఐక్యరాజ్యసమితి విఫలమయిందనే కాదూ? ఆ ప్రపంచ సంస్థ చూస్తుండగానే గత ఎనిమిది దశాబ్దాలలో అనేక యుద్ధాలు జరిగాయి. ప్రస్తుతం రెండు యుద్ధాలు ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ఫిబ్రవరి 24, 2022న ఆరంభమయింది. ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడంతో ప్రజ్వరిల్లిన ఈ యుద్ధాగ్నులు ఇప్పటికీ ఆరలేదు. ఎప్పటికి ఆరిపోతాయో తెలియదు. సోవియట్ యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ రిపబ్లిక్స్ ఉనికిలో ఉన్నప్పుడు ఉక్రెయిన్ అందులో భాగంగా ఉండేది. చాలా మంది రష్యన్లు, రష్యన్ భాష మాట్లాడేవారు ఉక్రెయిన్‌గా పిలవబడే ప్రాంతంలో నివశిస్తుండేవారు. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక గణతంత్ర రాజ్యంగా ప్రభవించింది. 2014%-%22 సంవత్సరాల మధ్య ఉక్రెయిన్ ప్రాంతాలు అయిన క్రిమియా, డొనెట్స్క్, లుహన్స్కిలను రష్యా ఆక్రమించుకుని బలవంతంగా తనలో కలిపివేసుకున్నది. తనను వ్యతిరేకించే సైనిక కూటమి 'నాటో' సభ్యత్వానికై ఉక్రెయిన్ దరఖాస్తు చేసుకుందని, ఉక్రెయిన్‌ను ఉపయోగించుకుని నాటో దేశాలు తనను చుట్టుముట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, తత్కారణంగా తన జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడినందునే ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడం అనివార్యమయిందని రష్యా సమర్థించుకున్నది. ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక దేశం.ఆ దేశం నాటోలో చేరినా, చేరకపోయినా స్వతంత్ర దేశంగా మనుగడ సాగించేందుకు ఆ దేశానికి సంపూర్ణ హక్కు ఉన్నది. ప్రపంచ దేశాలు ఆ హక్కును గౌరవించాలి. ఉక్రెయిన్ స్వతంత్ర రాజ్యంగా సంపూర్ణ రక్షణతో మనగలిగేందుకు ప్రపంచం హామీ పడాలి. మూడేళ్ల క్రితం ప్రారంభమైన యుద్ధం ఉక్రెయిన్ మనుగడకు తీవ్ర హానికరంగా పరిణమించింది. సెప్టెంబర్ 10, 2025 నాటికి రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లో 14,116 మంది పౌరులు మరణించారని, 36,481 మంది క్షతగాత్రులు అయ్యారని ఆ దేశంలో ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం ప్రతినిధులు సమగ్ర సాక్ష్యాధారాలతో నమోదు చేశారు. 56 లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు ఇతర దేశాలకు పరారవ్వగా మరో 37 లక్షల మంది పౌరులు దేశంలోనే నిరాశ్రయులు అయ్యారు. ఈ యుద్ధంలో ఉభయ పక్షాలలోను (రష్యా తరపున పోరాడుతున్న కొరియా సైనికులతో సహా) మొత్తం పది లక్షల మందికి పైగా సైనికులు మరణించారు. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు వందల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, సైనిక సామగ్రిని సరఫరా చేస్తున్నాయి (ఈ యుద్ధంలో నేరుగా పాల్గొనేందుకు అవి వెనుకాడుతున్నాయి). అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధంలో ఓడిపోతోంది. అన్ని విధాల భారీనష్టాలు చవిచూస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి చేసి ఈ యుద్ధాన్ని నిలిపివేయగల దక్షత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఉన్నది. అయితే ట్రంప్ అందుకు సుముఖంగా లేడు. ఆత్మరక్షణకై ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. నైతికత, న్యాయబద్ధత ఉక్రెయిన్ పక్షానే ఉన్నాయి. అయినా నిస్సహాయంగా నలిగిపోతోంది. అమెరికా ఊగిసలాట ధోరణి, ఐక్యరాజ్యసమితి అసమర్థతకు ఉక్రెయిన్ బలవుతోంది. ఉక్రెయిన్ యుద్ధం పనికిమాలిన, అనైతిక యుద్ధమని ఒక బలమైన దేశం, పొరుగున ఉన్న ఒక బలహీన రాజ్యంపై చేస్తున్న దురాగతం మినహా మరేమీ కాదని చరిత్ర తప్పక నమోదు చేస్తుంది. ప్రపంచాన్ని అమితంగా కలవరపరుస్తోన్న మరో యుద్ధాన్ని హమాస్ ప్రారంభించింది. పాలస్తీనాలో భాగమైన గాజా ప్రాంతాన్ని పరిపాలిస్తున్న మిలిటెంట్ గ్రూపే హమాస్. ఈ పశ్చిమాసియా ప్రాంతం ఇప్పటికే అనేక యుద్ధాలతో అతలాకుతలమైపోయింది. అక్టోబర్ 7, 2023న హమాస్ ఎలాంటి కవ్వింపు లేకుండా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఇది సమర్థించరాని చర్య. హమాస్ దాడిలో 1200 మంది ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. మరో 251 మంది ఇప్పటికీ హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. హమాస్ దాడిపై ఇజ్రాయెల్ భీకరంగా ప్రతిస్పందించింది. ఎడతెగని, బహుముఖీనమైన దాడులు ప్రారంభించింది. గాజా నుంచి పాలస్తీనియన్లు అందరినీ గెంటివేయడమే ఇజ్రాయెల్ లక్ష్యంగా ఉన్నది. పాలస్తీనియన్లు లేని గాజాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో కలుపుకోవడమే లక్ష్యంగా ఉన్నది. ఇజ్రాయెల్ ఇప్పటికే మరో పాలస్తీనియన్ ప్రాంతమైన వెస్ట్ బ్యాంక్‌ను చాలావరకు ఆక్రమించుకుని అక్కడి జనజీవనాన్ని నియంత్రిస్తోంది. పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి ఒక పరిష్కారంగా ఉన్న రెండు దేశాల సిద్ధాంతాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో 67,000 మంది మరణించారు.

వారిలో అత్యధికులు మహిళలు, బాలలే. పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైన మౌలిక సదుపాయాలు అన్నీ ధ్వంసమైపోయాయి. ఆహారం, మంచినీరు, ఔషధాలు అందుబాటులో లేక పాలస్తీనియన్లు చనిపోతున్నారు. హమాస్ దాడికి ప్రతీకారంగానే తాము దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ సమర్థించుకొంటోంది. అయితే ఇది సమర్థించలేని విషయం. ఇజ్రాయెల్ దాడులు మహాభీకరంగా ఉన్నాయి. ఎడతెగకుండా సాగుతున్నాయి. పైగా ఈ దాడుల లక్ష్యం న్యాయవిరుద్ధమైనది.. ఎంతమాత్రం ఆమోదయోగ్యమైనది కాదు. మాతృభూమిని కలిగి ఉండేందుకు పాలస్తీనియన్లకు హక్కు ఉన్నది. గాజాలో శాంతికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 20 అంశాల 'శాంతి ప్రణాళిక' నొకదాన్ని ప్రతిపాదించారు. ఇజ్రాయెల్ డిమాండ్లను చాలావరకు ఆమోదిస్తున్నట్టు ఈ శాంతి ప్రణాళిక కనిపిస్తున్నది. నేనీ వ్యాసం రాస్తున్న సమయానికి హమాస్ ఆ శాంతి ప్రణాళికను ఆమోదిస్తున్నదీ లేనిదీ తెలియరాలేదు. అన్నీ కోల్పోయి ఆకలి దప్పులతో అలమటిస్తున్న పాలస్తీనియన్లకు శాంతిని సమకూర్చాలంటే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడం మినహా హమాస్‌కు గత్యంతరం లేదు. అయితే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడమంటే పాలస్తీనియన్ల భవిష్యత్తును బాహ్యశక్తులకు స్వాధీనం చేయడమే అవుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఇంతకూ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక ప్రకారం పాలస్తీనా 157 దేశాల గుర్తింపుతో ఒక సార్వభౌమిక దేశంగా ప్రభవించేందుకు దోహదం జరుగుతుందా లేదా అన్న విషయమై స్పష్టత లేదు. హమాస్‌ను, పాలస్తీనియన్లను ఒకటిగా చూడడం సమంజసం కాదు. ఏమైనా హమాస్ దుస్సాహసం చాలా అవమానకరంగా ముగిసిందని చెప్పక తప్పదు. అంతేకాదు, పాలస్తీనియన్ల హక్కుల అణచివేత యథావిధిగా కొనసాగుతుంది. సరే, ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ చాలావరకు సూత్రబద్ధమైన వైఖరిని పాటిస్తూ వస్తోంది. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతిని నెలకొల్పేందుకు ప్రధాని మోదీ ప్రయత్నించారు.అయితే భారత్‌కు 1950లు, 1960ల్లో ఉన్న నైతిక అధికారం, రాజకీయ పలుకుబడి ఇప్పుడు లేవు. ఇజ్రాయెల్%-%హమాస్ యుద్ధం విషయమై భారత్ బాగా తడబడింది. మొదటి నుంచీ పాలస్తీనాకు అన్నివిధాల మద్దతునిస్తున్న భారత్ ఇజ్రాయెల్ వైపు మొగ్గు చూపుతూ వస్తోంది. ఇది ఒక విధంగా పాలస్తీనియన్లను వంచించడమేనని చాలా మంది భావించారు. పలువురు బహిరంగంగా విమర్శించారు. 'రెండు దేశాల ప్రణాళిక' కింద ఉనికిలో ఉండే హక్కు పాలస్తీనా, ఇజ్రాయెల్ రెండిటికీ ఉందని భారత ప్రభుత్వం సుదీర్ఘకాలంగా వాదిస్తూ వస్తోంది. అయితే ఈ వాదనను విడనాడడం తప్పు అనే విషయాన్ని భారత్ గుర్తించి తన వైఖరిని సరిదిద్దుకునేందుకు ప్రయత్నించింది. శక్తిమంతమైన దేశాలు, తమను వ్యతిరేకిస్తున్న బలహీన విరోధులపై ఎడతెగని వినాశనకర యుద్ధాలు చేస్తున్నాయనే సత్యాన్ని పాఠకుల దృష్టికి తీసుకురావడమే ఈ వ్యాసం లక్ష్యం. ఉక్రెయిన్, గాజా యుద్ధాల నిష్ఫలతను కూడా ఈ వ్యాసం ఎత్తి చూపింది. ఇవి వ్యర్థ యుద్ధాలు, ఎవరికీ ఏమీ ఒరిగేదేమీ లేదు. ప్రతి దేశంలోను యుద్ధోన్మాదులు ఉన్నారు. అనేక వివాదాలకు యుద్ధమే పరిష్కారమనేది వారి ప్రగాఢ విశ్వాసం. ఈ యుద్ధోన్మాద వైఖరిని అంతర్గత విభేదాల పరిష్కారానికి కూడా వారు వర్తింపచేస్తున్నారు. దేశీయ వ్యవహారాలలో వివాదాల పరిష్కారానికి 'యుద్ధం'కు ప్రత్యామ్నాయంగా 'హింస'ను ఉపయోగించడాన్ని వారు సమర్థిస్తున్నారు. 'బలవంతులే సరైనవారు' అన్న భావాన్ని వారు అంగీకరిస్తున్నారు. ఇదెలా న్యాయం? తమ నైతిక అధికారంతో సమస్యలు పరిష్కరించగల జవహర్‌లాల్ నెహ్రూ, డాగ్ హమ్మర్స్క్ జోల్డ్, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ లాంటి సమున్నత నాయకులు ఇప్పుడు ప్రపంచానికి అవసరం. వినాశనకర ఘర్షణ పథం నుంచి వైదొలిగేలా కలహించుకుంటున్న దేశాలను మరింతగా ప్రభావితం చేయగల దేశాలు కలిసికట్టుగా ముందుకురావలసిన అవసరం నేడు ప్రపంచానికి ఎంతైనా ఉన్నది. ప్రస్తుత ఐక్యరాజ్యసమితి వలే కాకుండా కొత్త అంతర్జాతీయ సంస్థల అవసరం నేడు ప్రపంచానికి చాలా ఉన్నది. ప్రస్తుతానికి మాత్రం అంతా అంధకారమే, శాంతి కుసుమాల ఉదయం కనుచూపుమేరలో లేదు.

# పార్టీ ఫిరాయింపు కేసు..
# ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్..

మొదటిపేజీ తరువాయి

ఇవాళ ఉదయం నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈనెల 1వ తేదీన జగరగాల్సిన విచారణ వాయిదా పడటంతో.. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు నేడు విచారణకు హాజరయ్యారు.

బీఆర్ఎస్‌లో గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యలో సుప్రీకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. ఈ మేరకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు.

అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదంటూ వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు వారు పార్టీ మారని వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. దీనిలో భాగంగా పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. ఈ మేరకు ఇవాళ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు విచారణకు హాజరయ్యారు. కాగా, ఎమ్మెల్యేల విచారణలు ముగిసిన అనంతరం స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారు అనేది చర్చనీయాంశంగా మారింది.

# అన్‌క్లెయిమ్డ్ సొమ్ములు రూ.1.84 లక్షల కోట్లు: నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి

ఈ మొత్తం అర్హులైన వారికి చేరేలా అధికారులే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు అన్‌క్లెయిమ్డ్ గురించి అవగాహన కల్పించేందుకు 'మీ సొమ్ము-మీ హక్కు' పేరిట మూడు నెలల ప్రచార కార్యక్రమానికి అహ్మదాబాద్‌లో శనివారం ఆమె శ్రీకారం చుట్టారు. గుజరాత్ ఆర్థిక మంత్రి కానుభాయ్ దేశాయ్, వివిధ బ్యాంకులు, ఆర్థిక శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బ్యాంకు డిపాజిట్లు, బీమా, ప్రావిడెంట్ ఫండ్, షేర్లు.. ఇలా వివిధ రూపాల్లో బ్యాంకులు, ఇతర నియంత్రణ సంస్థల వద్ద రూ.1.84 లక్షల కోట్లు మూలుగుతున్నాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ మొత్తాలు ఈ మూడు నెలల కాలంలో సరైన వ్యక్తులకు చేరేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. ఈ మొత్తం భద్రంగా ఉందని, సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని పౌరులకు సూచించారు. ప్రభుత్వం కస్టోడియన్‌గా వ్యవహరిస్తోందన్నారు.

దీర్ఘకాలంలో నగదును ఎవరూ క్లెయిమ్ చేయకపోవడం వల్ల ఒక సంస్థ నుంచి ఇంకో సంస్థకు బదిలీ అవుతుంటాయని మంత్రి చెప్పారు. బ్యాంకుల నంచి ఆర్‌బీఐకి, సెబీ నుంచి ఇంకో సంస్థకు ఇలా చేరుతుంటాయని పేర్కొన్నారు. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల కోసం ఆర్‌బీఐ %ఖణఆవీ% పోర్టల్‌ను రూపొందించిందని గుర్తుచేశారు. ఈ పోర్టల్ ద్వారా పౌరులు తమకు చెందిన నగదును క్లెయిమ్ చేసుకొనేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందన్నారు. అవసరమైతే బ్యాంకులు గ్రామాల్లో స్టాళ్లు ఏర్పాటు చేయాలి సూచించారు.

# అమెరికాలో దుండగుడి కాల్పులు..
# హైదరాబాద్ విద్యార్థి మృతి

మొదటిపేజీ తరువాయి

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి..

చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

## 215 దేశాల పురాతన నాణేలు, కరెన్సీ సేకరణ







అపురూప వస్తువులను సేకరించటమే అభిరుచిగా కొందరు ప్రత్యేక గుర్తింపు పొందుతుంటారు. అలాంటి వారిలో ఒకరు పంజాబ్‌లోని బఠిండాకు చెందిన హరిచంద్ ప్రజాపతి. ఆయన మూడు దశాబ్దాలుగా పురాతన కాలం నాటి కరెన్సీ నోట్లు, నాణేలు సేకరిస్తున్నారు. భావితరాలకు పురాతన సంపదను కళ్లకు కట్టినట్టు చూపిస్తూ, పలువురి మన్ననలు అందుకుంటున్నారు. 2400 ఏళ్ల నాటి కరెన్సీ నోట్ల నుంచి 900 ఏళ్ల పూర్వం నాటి నాణేలను సేకరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అరుదైన నాణేలు, కరెన్సీ నోట్ల కోసం ఎంతో డబ్బు వెచ్చించారు. మొగలుల కాలం నుంచి బ్రిటిష్ పాలన, స్వతంత్ర భారతదేశంలోని నాణేలు కూడా హరిచంద్ వద్ద ఉన్నాయి. ఇతను సేకరించిన వాటిలో అత్యంత అద్భుతమైన వస్తువులలో ప్రపంచంలోనే అతి చిన్న బంగారు నాణెం ఒకటి. ప్రారంభంలో 80 దేశాల నుంచి నాణేలు, నోట్లను సేకరించారు. తర్వాత దీనిని అభిరుచిగా మార్చుకుని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కరెన్సీలను సేకరించడం మొదలుపెట్టారు. హరిచంద్ వద్ద 215 దేశాల కరెన్సీ నోట్లు ఉండటం విశేషం. పురాతన పాత్రలు, రేడియోలు, కనుమరుగవుతున్న ఇతర కళాఖండాలను కూడా సేకరించడం ఇతని హాబీ. హరిచంద్‌కు చిత్రలేఖనంలోనూ ప్రావీణ్యం ఉంది.

నవంబరు 23న.. భారత్‌కు నీరవ్‌మోదీ అప్పగింత..?

'30 సంవత్సరాల క్రితం నాకు నోట్స్ సేకరించడం పట్ల మక్కువ ఏర్పడింది. క్రమేపీ చారిత్రక అంశాలపై ఆసక్తి మళ్లింది. ఇలా పురాతన నాణేలను కూడా సేకరించడం ప్రారంభించాను. మా నాన్న నాకు చాలా పురాతన నాణేలు ఇచ్చారు. స్నేహితులు కూడా పాత కాలం నాటి నాణేలను బహుమతులుగా ఇచ్చారు. కాలక్రమేణా ఇది అభిరుచిగా మారింది. నాణేలను మొదట చైనా ఉపయోగించింది. మొదట్లో వాణిజ్యం నాణేల మార్పిడిపై ఆధారపడింది. క్రమంగా కని, కౌడి, ఆనా వంటి కరెన్సీలు వాడుకలోకి వచ్చాయి' అని హరిచంద్ పేర్కొన్నారు.

# గత రెండేళ్లలో బిహార్‌లో 50 లక్షల మందికి ఉపాధి

మొదటిపేజీ తరువాయి

20 ఏళ్ల క్రితం బిహార్‌లో విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం వల్ల యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోవాల్సి వచ్చిందని ప్రధాని అన్నారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పు వల్ల బిహార్‌కు వలసలు ప్రధాన సమస్యగా మారాయన్నారు. వాటిని అరికట్టాలంటే రాష్ట్రంలోనే ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని.. అందుకు అనుగుణంగా నీతీశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తమ ప్రభుత్వం గత దశాబ్దంలో దేశంలో 5,000 ఐటీఐల(%ఃఃు%)ను ప్రారంభించిందని.. అవి పారిశ్రామిక విద్యకు ముఖ్యమైన కేంద్రంగా మాత్రమే కాకుండా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి వర్క్‌షాప్‌లుగా కూడా పనిచేస్తున్నాయన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దుకునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# మావోయిస్టులు లొంగిపోవాల్సిందే: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు.

మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు.

నవంబరు 23న.. భారత్‌కు నీరవ్‌మోదీ అప్పగింత..?

మార్చి 31, 2026 తర్వాత ఇటువంటి గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టులో పిటిషన్

మొదటిపేజీ తరువాయి

జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది.

# హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు

హైదరాబాద్: జంటనగరాల పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలను పెంచాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ -ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మొదటి మూడు స్టేజీల వరకు రూ.5 చొప్పున పెంచనున్నారు. 4వ స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీ వసూలు చేయనున్నారు. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ తర్వాత అదనంగా రూ.10 ఛార్జీ వసూలు చేయనున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి పెంపు అమల్లోకి రానుంది.




నగరంలో దశలవారీగా హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల రాబోయే రెండేళ్లలో 2,800 ఎలక్ట్రిక్ బస్సులను దశల వారీగా డీజిల్ బస్సుల స్థానంలో ప్రవేశ పెట్టాలని సంస్థ భావిస్తోంది. ఇందుకోసం మరో పది డిపోలను అదనంగా ఏర్పాటు చేయాలని, వాటికి 10 ఛార్జింగ్ స్టేషన్లు అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు. డిపోలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, వాటి నిర్వహణ కోసం తప్పనిసరి పరిస్థితుల్లో అదనపు ఛార్జీలను వసూలు చేయాల్సి వస్తుందని.. అందుకు ప్రజలు సహకరించాలని టీజీఎస్ ఆర్టీసీ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# అర్ధనగ్నంగా..సిగరెట్ తాగుతూ.. కోర్టు ఆన్‌లైన్ విచారణలోకి

కోర్టు విచారణ సమయంలో ఓ వ్యక్తి అర్ధనగ్నంగా..సిగరెట్ తాగుతూ ఆన్‌లైన్‌లోకి వచ్చిన ఘటన తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సెప్టెంబర్ 16, 17తేదీల్లో ఓ కేసులో దిల్లీ కోర్టు ఆన్‌లైన్ విచారణను చేపట్టింది. విచారణ జరుగుతున్న సమయంలో ఓ వ్యక్తి లోదుస్తుల్లో అర్ధనగ్నంగా వీడియో కాల్‌లో లాగిన్ అయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో అతడు సిగరెట్, మందు తాగుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ చర్యలను తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం అతడిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించింది. అకిబ్ అఖ్లక్ అనే యూజర్ ఐడీతో లాగిన్ అయిన వ్యక్తిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు లొకేషన్ ఆధారంగా నిందితుడిని న్యూదిల్లీలోని గోకుల్‌పురికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్‌గా గుర్తించారు.

అతడు తరచూ లొకేషన్లు మారుస్తుండడం వల్ల నిందితుడిని గుర్తించడంలో ఆలస్యమైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి.. కోర్టు విచారణలోకి లాగిన్ అయ్యేందుకు ఉపయోగించిన మొబైల్ ఫోన్, సిమ్ కార్డ్, రౌటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే అతడికి అనుమతిలేని ఆన్‌లైన్ విచారణకు కావాల్సిన లాగిన్ వివరాలను ఎలా పొందాడనే విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇమ్రాన్‌పై దిల్లీ వ్యాప్తంగా 50కి పైగా దోపిడీ, ఇతర నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. కోర్టుకు సంబంధించిన విచారణలు జరిగే వెబ్‌ఎక్స్ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫామ్ గురించి తన స్నేహితుడు చెప్పడంతో ఆన్‌లైన్ విచారణలు ఎలా చేపడతారో చూడడానికి అందులో లాగిన్ అయినట్లు నిందితుడు చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబరు 05 2025

# కోరుట్లలో వైభవంగా ఆర్ఎస్ఎస్ పథసంచలన్

# ఘనంగా శతాబ్ది ఉత్సవ వేడుకలు

**కొండబత్తిని అమర్‌నాథ్, కోరుట్ల ప్రతినిధి**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ, ప్రపంచవ్యాప్తంగా శతాబ్ది వేడుకలు జరుగుతున్నాయి.

1925 సంవత్సరములో కేవలం ఐదుగురితో ప్రారంభించబడిన ఆర్ఎస్ఎస్ దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా శాఖలుగా విస్తరించింది.

సమాజంలోని అన్ని రంగాలలో సేవా కార్యక్రమాలను, సంస్కరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద సాంస్కృతిక సంస్థ.

ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలలో భాగంగా కోరుట్లలో నిన్న తేదీ అక్టోబర్ 4, శనివారం రోజున స్వయంసేవకులు కోరుట్లలో పెద్ద ఎత్తున పథసంచలనం నిర్వహించారు.

పథసంచలన్ జూనియర్ కాలేజ్ శ్రీ దుర్గా మాత మందిరం నుండి ప్రారంభించి సివిల్ హాస్పిటల్, హనుమాన్ మందిరం, నంది విగ్రహం నుండి హైవేపై సాగి కల్లూరు రోడ్, యూనియన్ బ్యాంక్ ముందు తిరిగి అక్కడి నుండి కార్గిల్ చౌరస్తా గుండా గాంధీ రోడ్ వైపు, వెంకటేశ్వర స్వామి గుడి, వాసవి మాత మందిరం ముందు నుండి లైబ్రరీ వైపు వెళ్లి, చివరగా మళ్లీ దుర్గా మందిరం చేరింది.

ఈ పథసంచలన్‌లో వేలాది స్వయంసేవకులు పూర్తి గణవేష్ (విద్యార్థి దుస్తులు)లో నిర్వహించిన ఊరేగింపుతో కోరుట్ల పులకరించింది.

సివిల్ డ్రెస్సులో ఉన్న వందలాది స్వయంసేవకులు నిర్వహణ, రక్షణ ఏర్పాట్లు చూశారు.

**- కోరుట్ల వాసులు వివిధ ప్రదేశాలలో ఊరేగింపుకు స్వాగతం పలికి, ఊరేగింపులో ధర్మధ్వజంపై, పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై పూలరేకులు చల్లారు. స్వచ్ఛందంగా ప్రజలు ఈ పథయాత్రపై**



**పూలవర్షం కురిపించారు. ఆడామగ చిన్నా పెద్దలు ఈ పథయాత్రకు స్వాగతం పలికిన తీరు అద్భుతం.**

భారత జాతి పరమ వైభవ స్థితి కొరకు ఆర్ఎస్ఎస్



అలుపెరుగని వ్యక్తి నిర్మాణ కార్యంలో పనిచేస్తున్నదని, ఆర్ఎస్ఎస్ సర్వవ్యాపిగా మారడం ఆనందంగా ఉందని సీనియర్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, ప్రముఖులు కరపత్రంలో తెలిపారు.

భారత్‌ను విశ్వగురువుగా పునఃస్థాపించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, నాయకులు పేర్కొన్నారు.



వేల సంవత్సరాలుగా భారతదేశంపై జరిగిన దాడులు, ఆక్రమణలు, అణచివేతల నుండి భారత్‌ను జాగృతపరచి పునర్నిర్మించే శపథంతో సంఘం పనిచేస్తుందని అన్నారు.

**- స్వయంసేవకులు ఆర్ఎస్ఎస్ శాఖలను బలోపేతం చేయడం కొరకు అలుపెరుగని పని చేస్తారని కరీంనగర్ విభాగ వ్యవస్థ ప్రముఖ్ శ్రీ వడ్లకొండ రాజా గంగాధర్ యాత్రను ఉద్దేశించి ప్రజలకు తెలియజేశారు.**

దేశ అంతర్గత శక్తులు, విదేశీ శక్తుల నుండి ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ కార్యకర్తలు మరింత కృషి చేస్తారని అన్నారు.

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఈ సంవత్సరమంతా కొనసాగుతాయని, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సంపర్క కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, సంఘ స్వయంసేవకులు ప్రతి ఇంటికి స్టిక్కర్లు, సంఘ సాహిత్యం అందజేస్తారని శ్రీ రాజ గంగాధర్ గారు తెలిపారు.

ఇదిలా ఉంటే పోలీసులు ఈ యాత్ర నిర్వహణ అనుమతి గురించి లోతుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**- ఎన్నికల కోడ్ ఉంది - పోలీసులు**
**- ఆర్ఎస్ఎస్ రాజకీయ సంస్థ కాదు - ఎన్నికల కోడ్ ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలకు వర్తించదు - బోయిని సత్యనారాయణ**

ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు కట్కం సునీల్, శ్రీగద్దె నరేందర్‌తో కలిసి కోరుట్ల సీఐ సురేష్ బాబు గారిని కలిసిన కోరుట్ల ప్రముఖ న్యాయవాది శ్రీ బోయిని సత్యనారాయణ పోలీసులు సమగ్రంగా వివరాలు అందించారు.

మరి, తెలంగాణలో స్థానిక ఎన్నికల కోడ్ ఉన్నందున ఆర్ఎస్ఎస్ పథసంచలన్ జరపకూడదని కోరుట్ల సీఐ



శ్రీ సురేష్ బాబు గారు బోయిని సత్యనారాయణతో అన్నారు.

ఎన్నికల కోడ్ ఆర్ఎస్ఎస్ కు వర్తించదని, ఆర్ఎస్ఎస్ రాజకీయ పార్టీ కాదని, ఆర్ఎస్ఎస్ ఎన్నికల్లో పోటీ చేసే సంస్థ కాదని సత్యనారాయణ గారు పోలీసులకు వివరించారు.

ఎన్నికల అధికారిగా ఉన్న డీపీఓ (జిల్లా పోలీస్ అధికారి) గారితో మేము సంశయ నివారణ చేసుకున్నామని, ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలకు ఎన్నికల కోడ్ వర్తించదని డీపీఓ ధృవీకరించిన విషయాన్ని సత్యనారాయణ, సీఐకి స్పష్టం చేశారు.





మెటుపల్లి డీఎస్పీ శ్రీ అడ్లూరి రాములు గారు కూడా బోయిని సత్యనారాయణ గారితో మాట్లాడి ఆర్ఎస్ఎస్ ఊరేగింపు గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు.

ఆర్ఎస్ఎస్ ఒక వ్యక్తి నిర్మాణ సంస్థ అని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగవని డీఎస్పీ గారికి, పోలీస్ అధికారులకు సత్యనారాయణ అడ్వకేట్ గారు భరోసా ఇచ్చారు.

ఆర్ఎస్ఎస్ పథసంచలన్ (మార్చ్)ను స్వయంసేవకులు పూర్తి క్రమశిక్షణతో, శాంతియుతంగా నిర్వహిస్తారని, ఈ ఊరేగింపు ఎంతో కన్నుల పండువగా ఉంటుందని సత్యనారాయణ గారు పోలీస్ అధికారులతో చెప్పడంతో ఈ పథసంచలన్ కు పోలీస్ శాఖ కూడా తగిన బందోబస్త్ కల్పించిందని, తగిన భద్రతా ఏర్పాట్లు చేశారని సత్యనారాయణ గారు తెలిపారు.

ఈ యాత్ర నిర్వహణలో సహకరించిన పోలీస్ డిపార్ట్‌మెంట్ కు, తగిన భద్రత కల్పించిన స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చిరంజీవి గారికి, స్వాగతించిన ప్రజలకు శ్రీ బోయిని సత్యనారాయణ గారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరేసుకుని యువతి ఆత్మహత్య



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడిపల్లి ఠాణా పరిధిలోని చెంగిచర్లలో ఐదేళ్ల క్రితం తండ్రి మరణంతో డిప్రెషన్‌కు గురైన మాధురి అనే యువతి ఆత్మహత్యకు పాల్పడింది. గురువారం సాయంత్రం, ఇంట్లో ఎవరూ లేని సమయంలో వంటగదిలో కత్తితో గాయపరచుకుని, అనంతరం సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుంది. ఆమె తల్లి అడ్డుకోబోగా, మాధురి తల్లిని స్టీల్ బాటిల్‌తో కొట్టి గాయపరిచింది. ఘటనాస్థలిలో లభించిన లేఖలో, తాను జీవించదలచుకోలేదని, తన మరణానికి ఎవరూ బాధ్యులు కాదని మాధురి రాసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
దసరా పండుగ సందర్భంగా స్నేహితులతో కలిసి వేడుకలు చేసుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో బడికోల్ అజయ్ రెడ్డి అనే యువకుడు మృతి చెందాడు. జాతీయ రహదారి 44 రేకులబావి సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించినట్లు ఎస్సై మన్మధరావు తెలిపారు. యువకుడు డిగ్రీ చదువుతున్నాడు మరియు అతని తండ్రి వ్యాపార నిమిత్తం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి కిష్టాపూర్ జమున వెంచర్‌లో నివసిస్తున్నాడు.

## కొండాపూర్ లో హైడ్రా కూల్చివేతలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్‌లోని కొండాపూర్ సర్వే నంబర్ 59. లో భారీ బందోబస్తు నడుమ హైడ్రా కూల్చివేతలు శనివారం మొదలయ్యాయి. ఇటీవల సుప్రీంకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో, బిక్షపతినగర్ లోని నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది. రెండున్నర దశాబ్దాలుగా ఈ భూమిపై వివాదం నడుస్తుండగా, ఈ స్థలం ప్రభుత్వానిదని కోర్టు తీర్పు చెప్పడంతో హైడ్రా రంగంలోకి దిగింది. మీడియా, స్థానికులను 2 కిలోమీటర్ల దూరం నుండే పోలీసులు అడ్డుకుంటున్నారు.

## HNDS ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ నిమజ్జనం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ లోని మెట్టుపల్లి పట్టణం లో వెల్లుల్ల రోడ్ దగ్గర అభయ హనుమాన్ గుడి ముందు దగ్గర మైదాన్ లో హనుమాన్ నగర్ లో హనుమాన్ నగర్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఘనంగా బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమం లో హనుమాన్ నగర్ ప్రతి ఇంటి నుండి మహిళా లు పిల్లలు పెద్దలు బందు మిత్రులు అందరు అత్యధిక సంఖ్య లో ఆట పాటలతో ఆనందం గా బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమం విజయ వంతం చేసారు

## కరెంట్ షాక్‌తో ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
అబ్దుల్లాపూర్ మెట్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో కొండ్రు రవి కుమార్ అనే ఎక్సైజ్ కానిస్టేబుల్ తన ఇంట్లో కరెంట్ షాక్‌తో మృతి చెందారు. 2014లో ఎక్సైజ్ పోలీసు ఉద్యోగంలో చేరిన ఆయన ప్రస్తుతం ఉప్పల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో పనిచేస్తున్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## అలయ్ బలయ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కరపత్రం ప్రతినిధి అందోలు**
అందోలు నియోజకవర్గంలోని వట్ పల్లి మండల కేంద్రంలో చంటి క్రాంతి కిరణ్, ఆధ్వర్యంలో నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తాలెల్మ గ్రామంలో సన్నాహక సమావేశం తాలెల్మ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి, అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాగౌడ్, మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సోమవారం వట్ పల్లి మండల కేంద్రంలో మాజి ఎం ఎల్ ఎ చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజి మంత్రి హరీష్ రావు. తెలంగాణ ఉద్యమ నాయకులు కళాకారులు.హాజరవుతున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ అనురాగాలు పంచుకోని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు

## పేదల కడుపు నింపుతున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**- కరోనా కష్టకాలం నుండి సేవలు**
**-1625 రోజులుగా నిరంతర అన్నదానం**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
కరోనా కష్టకాలం నుండి పేదల కడుపు నింపుతూ దాతల సహకారంతో నిరంతరం అన్నదానం చేస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. శనివారం ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నేటికీ 1625 రోజులకు చేరుకుంది ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ దానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

## టి.డబ్ల్యూ.జె.ఎఫ్. జిల్లా అధ్యక్షునికి సన్మానం.

**కరపత్రం ప్రతినిధి కాగజ్నగర్, అక్టోబర్ 4,**
కాగజ్నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటీ హాలులో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా (టిడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ వడ్నాల వెంకన్నను ఈరోజు శనివారం పద్మశాలి కుల పెద్దలు పూల బొకె ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిందం చంద్రయ్య, నల్ల కనకయ్య, గుల్లపల్లి ఆనంద్ ,రాపల్లి సదానందం, గుల్లపల్లి నాగేశ్వరరావు, గడుదాసు మల్లయ్య , దోమల సురవర్ధన్, కొంపెల్లి సుదర్శన్ ,నూతి సుదర్శన్, బంక శ్రీనివాస్, తేలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ధ్వంసం కేసులో నిందితుడిపై కేసు నమోదు

**- కోనరావుపేట ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల హామ్లెట్ గ్రామమైన గొల్లపల్లి గ్రామంలో కారు ధ్వంసం చేసి లక్ష రూపాయల నష్టం కలిగించిన ఘటనపై కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోనరావుపేట ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 2న వట్టిమల్ల గ్రామానికి చెందిన బండ రవి కారును అదే గ్రామానికి చెందిన మెడుదుల కార్తీక్ ధ్వంసం చేశాడని పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భారత్ చేతికి వి ఐ టీ ఓ

స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేయలేని పని మన ప్రధాని నరేంద్ర మోదీ చేసి చూపించారు...చరిత్రలో నిలిచిపోయే విజయం...ఐక్యరాజ్యసమితిలో 5 దేశాలకు మాత్రమే శాశ్వత సభ్యత్వం ఉంటుంది...ఆ జాబితాలో 6వ దేశంగా భారతదేశం శాశ్వత సభ్యత్వం సాధించింది...దీనికి మద్దతుగా 146 దేశాలు మనకు మద్దతుగా నిలిచారు..మన భారతదేశాన్ని వ్యతిరేకించే చైనా కూడా మనకు సపోర్టుగా నిలబడింది

# మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు

## - పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**



మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని రెండో బైపాస్ వైకుంఠధామం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపుకుంటూ వెళ్లే సమయంలో వాహనదారుడు ప్రమాదానికి గురి కావడమే కాకుండా, ఎదురుగా వచ్చే ప్రజలకు గాని వాహనాలకు గాని ప్రమాదకరంగా తయారయ్యారని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి వాహనాలు నడిపే వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని, మద్యం తాగిన వారిని కోర్టులో ప్రవేశపెట్టిన సమయంలో జరిమానా తో పాటు జైలు జీవితం గడపాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ట్రాఫిక్ పోలీసులు. సిబ్బంది ఉన్నారు.

# హరీశ్ రావు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఐలాపూర్ మాణిక్ యాదవ్



**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ సభ్యులు తన్నీరు హరీశ్ రావు వారి నివాసంలో బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, శ్రీకాంత్, కొలను బాల్ రెడ్డి, సోమిరెడ్డి, అంజయ్య తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు అందరికీ దసరా శు భాకాంక్షలు తెలియజేస్తూ, సాంప్రదాయ పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, ఆనందాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అలాగే పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చ జరిపారు.

# ఈనెల 19న రాజన్న గుడికి శృంగేరి పీఠాధిపతి రాక

## - ఆలయంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన, సూచనలు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులను ఈనెల 19న శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు పరిశీలించి పలు సూచనలు ఇవ్వనున్నారు. ఉత్తర భారత పర్యటనలో పలు రాష్ట్రాలలోని వివిధ దేవాలయాల సందర్శనలో భాగంగా బాసర దేవాలయ సందర్శన అనంతరం వేములవాడ దేవాలయాన్ని సందర్శించి, రాజన్న గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. దేవాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు భీమేశ్వరాలయాన్ని సందర్శించనున్నారు. శృంగేరి పీఠాధిపతి పర్యటన నేపథ్యంలో రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయంలో చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు.

# మంత్రి దామోదర్ కు దసరా శుభాకాంక్షలు



**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

విజయదశమి పండుగ సందర్భంగా రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, తెలంగాణ అసెంబ్లీ విప్ ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమలను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిరజేశారు. ఆయన వెంట తదితర నాయకులు ఉన్నారు.

# ఘనంగా ముదిరాజ్ నేత జన్మదిన శుభాకాంక్షలు



**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణ మాజీ ఎంపీటీసీ, జోగిపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పట్లూరి శివశేఖర్ జన్మదిన వేడుకలను ముదిరాజ్ సోదరులతో పాటు వివిధ రాజకీయ నాయకులు ఘనంగా జరిపి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ బంధువుల ఐక్యతకు తన వంతు కృషి చేస్తానని అలాగే జోగిపేట పట్టణ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# జోగిపేట పట్టణంలో అమైరా" సినిమా హాలు ఏర్పాటుకు భూమి పూజ..

## - హర్షిస్తున్న ప్రజలు, వ్యాపారులు

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**





ఒకప్పుడు ఉమ్మడి మెదక్ జిల్లా జోగిపేట పట్టణం అంటే వ్యాపారాకి కేంద్రా బిందువుగా వెలుగొంది. జోగిపేట పట్టణానికి సరిహద్దులైన మండలాల రైతులు ప్రజలతోపాటు చిన్న, పెద్ద ప్రతి వ్యాపారం కోసం ఇక్కడికి వచ్చేవారు. అలాగే జోగిపేట పట్టణంలో వినోదానికి సంబంధించి హనుమాన్ టాకీస్ అనే థియేటర్ ఎంతో పేరు గాంచింది. ప్రత్యేకంగా ఇందులో నడిచే సినిమాల కోసం పల్లె సీమల నుండి ఎడ్లబండ్లపై వచ్చి కిలచించేవారు. రాను రాను మరో వెంకటేశ్వర డీలక్స్ ఏర్పాటు చేశారు. దీంతో ఇక్కడ వ్యాపారంతో పాటు వినోదం కోసం ఇక్కడికి ప్రజలు తండోపతండాలుగా వచ్చేవారు. దీంతో వ్యాపారాలు సజావుగా కొనసాయి. కాగా కాలక్రమేనా హనుమాన్ థియేటర్ యజమాన్యం మారడంతో మూసి వేశారు. వెంకటేశ్వర డీలక్స్ థియేటర్ కూడా ముతపడింది. అంతే జోగిపేట పట్టణంలో ప్రజలకు వినోదం కరువైంది. సినిమాలు చూడాలంటే జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తో పాటు జంట నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. దీంతోపాటే జోగిపేట పట్టణంలో వ్యాపారాలు సైతం తగ్గుముఖం పట్టాయి.జోగిపేట పట్టణంలో సినిమా థియేటర్ ఏర్పాటు చేస్తే పట్టణ అభివృద్ధి చెందుతుందని గమనించిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సినిమా థియేటర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చారు. ఇదే క్రమంలో ఈ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పట్లోళ్ల సురోత్తం రెడ్డి స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో "అమైరా" సిని మ్యాక్స్ సినిమా హాలు ఏర్పాటు చేయడానికి సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా విజయదశమిని పురస్కరించుకుని సురోత్తం రెడ్డి ఆయన సతీమణి కృష్ణవేణితో సహా కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు, మిత్రులతో కలిసి "అమైరా" సిని మ్యాక్స్ సినిమా హాలు ఏర్పాటు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఏర్పాటు అయితే జోగిపేట పట్టణా పరిసరాల ప్రాంతాల ప్రజలు ఇక్కడికి రావడంతో వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని పలువురు సురోత్తం రెడ్డిని అభినందించారు.

# కుత్బుల్లాపూర్, మహేశ్వరం ప్రజలకు మెడికల్ కాలేజీ అవసరం: హరీష్ రావు తీవ్ర ఆవేదన

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 కరపత్రం ప్రతినిధి**



కుత్బుల్లాపూర్, మహేశ్వర ప్రాంతాల్లో ప్రజలకు మెడికల్ సేవలు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నందుకు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ సాంక్షన్ అయినప్పటికీ, అది ఇంకా పూర్తి చేయలేదని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుత్బుల్లాపూర్‌కి 182 కోట్ల రూపాయలతో జీవో నం. 162 ద్వారా మెడికల్ కాలేజ్ ను ఆమోదించగా, ఆ ప్రాంతాల్లో ఇది అమలు కాలేదని చెప్పారు. ఈ క్రమంలో మేడ్చల్ జిల్లాకి కూడా మెడికల్ కాలేజీ లేకుండా చేయడం ప్రభుత్వ వైఫల్యం అని ఆయన మండిపడ్డారు. కుత్బుల్లాపూర్‌లో ఏర్పాటు కావలసిన మెడికల్ కాలేజీని కిమ్స్ ఆసుపత్రిలో కలిపివేశారని, పేదలకు వైద్య సేవలు అందకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. కుత్బుల్లాపూర్, మహేశ్వర ప్రాంతాల్లో 500 పడకల మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఎల్బీనగర్ , ఆల్వాల్‌లో 1000 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లు నిర్మించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు పేర్కొన్నారు.

హైదరాబాద్ టీమ్స్ ఆస్పత్రులు ఆరు నెలల్లో పూర్తి చేయాలి హరీష్ రావు డిమాండ్ హైదరాబాద్ నగరంలోని టిమ్స్ ఆసుపత్రి భవనాలు ఆరు నెలల్లో పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ గడువులో నిర్మాణాలు పూర్తికాకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. హరీష్ రావు, కొత్తపేట టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీలిస్తూ, భవన నిర్మాణ పురోగతిని సమీక్షించారు. రెండు సంవత్సరాలుగా ఆసుపత్రి ప్రారంభం ఎందుకు నిలిచిందని ప్రశ్నిస్తూ, "భూసేకరణ, టెండర్లు, డిజైన్ పనులు పూర్తయ్యినా ఐదు అంతస్తులు మాత్రమే నిర్మాణం అయి, ప్రజలకు అవసరమైన సేవలు అందడంలో ఆలస్యం జరుగుతోంది" అని పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, మేడ్చల్ జిల్లాలో మెడికల్ కాలేజీలు లేకపోవడం, ఆసుపత్రులను ప్రైవేట్ మాధ్యమాల్లో విలీనం చేయడం వల్ల పేదలకు వైద్య సేవలు అందకపోవడం బాధాకరమని అన్నారు. అలాగే, ఆరోగ్యశ్రీ నిధుల బకాయిని నిర్లక్ష్యం చేయడం వల్ల పేదలకు సేవలలో అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేసి పేదలకు వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరానికి కేంద్రీకృతంగా ఉన్న టిమ్స్ ఆసుపత్రులు సమయానికి ప్రారంభం కాకపోతే, ప్రజా సమస్య పరిష్కారానికి ఉద్యమిస్తామని హరీష్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రాబోవు కాలమంతా... బడుగులు, బహుజనులదే రాజ్యం

## - 42 శాతం రిజర్వేషన్ జాగృతితోనే సాధ్యపడింది
## - రాష్ట్రంలో... బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఐక్యత అవసరం
## - జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

**గజ్వేల్ అక్టోబర్ 04, కరపత్రం ప్రతినిధి**



రాబోవు కాలమంతా బడుగులు, బహుజనులదే రాజ్యమని, అలాగే రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఐక్యత ఎంతో అవసరమని రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం పొందిన అనంతరం కల్వకుంట్ల కవితను కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీల్లో ఐక్యత లోపించిన కారణంగానే రాజ్యాధికారానికి దూరం అవుతుండగా, వారిని చైతన్యం చేస్తూ సంఘటత పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలని, ఇందుకు జాగృతి సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా బీసీలకు 42 శాత%శీ% రిజర్వేషన్ దక్కుతుండడాన్ని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతుండగా, అన్ని పార్టీల్లోని బడుగు బలహీన వర్గాలు అధిష్టానాలను ఒప్పించేందుకు కృషి కోరారు. అయితే కామారెడ్డి డిక్లరేషన్ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, కోర్టులో అడ్డుకోవాలని చూస్తున్న వారికి తగిన రీతిలో జవాబు చెప్పాలని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలవుతుండగా, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అందుకు భిన్నంగా కొన్ని పార్టీలు వ్యవహరిస్తూ తమ అనుచరులను కోర్టులో కేసులు వేయించినట్లు గుర్తు చేశారు. కాగా తమకు న్యాయస్థానాలపై పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతిని పటిష్టం చేసి సత్తా చాటుతామని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటం చేస్తున్న కవితకు అన్ని వర్గాల నుండి సంపూర్ణ మద్దతు వస్తుండగా, రాష్ట్రంలో జాగృతి, కాంగ్రెస్, బిజెపి మినహా ఇతర పార్టీలు అంతర్ధానం అవుతాయని వివరించారు.

# సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు పేరెంట్స్ ఆధ్వర్యంలో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు.

**కరపత్రం ప్రతినిధి కల్లూరు గౌతమ్**

కల్లూరు మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల%ఢ% కళాశాలలో కోతులు బెడద రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో అక్కడున్నటువంటి విద్యార్థినిలు ఉపాధ్యాయులు వర్కింగ్ స్టాఫ్ ప్రతిరోజు ఎంతో ఇబ్బందులు పడుతున్న సందర్భంగా దృష్టిలో ఉంచుకొని ఈ కోతుల నివారణకు సోలార్ ఫెన్సింగ్ మాత్రమేనని, ఈ సమస్య పరిష్కారం అవుతుందని, ఈ నిర్ణయాన్ని పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు పై అధికారుల, ప్రజా ప్రతినిధుల, దృష్టికి తీసుకువెళ్లినా సమస్య సత్వర పరిష్కారం లేనందున తల్లిదండ్రులే తమ వంతు సహాయ సహకారాలతో, అలాగే ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు అధికారుల అనుమతులతో శనివారం కల్లూరు తాసిల్దార్ పులి సాంబశివుడు ముఖ్యఅతిథిగా పాల్గొని, అధ్యాపక బృందం, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ సాంబశివుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పిల్లల కోసం చేస్తున్న పేరెంట్స్ ను కమిటీని ఆయన అభినందించారు దీనికి సహకారం అందించిన అధ్యాపక బంధాన్ని కూడా అభినందించారు. ఈ సోలార్ ఫెన్సింగ్ మొత్తం వేయుటకు 4 లక్షల నుండి 5 లక్షల వరకు అంచనా వ్యయ నిర్ణయంతో తల్లిదండ్రుల సహకారంతో రెండు లక్షల రూపాయలు




వరకు సమకూర్చుకొని ఈరోజు పని ప్రారంభం చేసుకున్నామని ఇంకను అవసరమయ్యే డబ్బుల కోసం దాతల సహకారంతో ఈ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ చుట్టూ సోలార్ పెన్సింగ్ వేయించి, అక్కడ ఉండేటువంటి పిల్లలకు రక్షణగా మా వంతు సహాయ సహకారాలు అందించి కోతుల బారి నుండి కాపాడటమే మా ముందున్న లక్ష్యంగా అనుకొని ఈ పని చేయడం ప్రారంభించి, పూర్తి అయ్యేవరకు అందరం కలిసి ఈ పని చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కనకదుర్గ సీనియర్ ఉపాధ్యాయులు జూనియర్ ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు కొలికపోగు శ్రీనివాసరావు కార్యదర్శి పరిగడుపు బాబురావు జంగం జయరాజు మర్సకట్ల కిషోర్ మేరుగు శ్రీనివాసరావు,సంగెపు రామకృష్ణ బెంజి జయదీప్ ప్రకాష్ కిరణ్ నరేష్ లాలు నరసింహారావు నిర్మల నగేష్ తదితరులు పాల్గొన్నారు.